నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 09, 2024 | www.navatelangana.com

మతాలకతీతంగా మనిషిని..

ఆవిష్కరించేదే కవిత్వం : కవులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఈ సమాజంలో మతాలకు అతీతముగా మనిషి ఆవిష్కరించేది ఒక కవిత్వం మాత్రమేనని పలువురు కవులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆదివారం సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర మహాసభలు ఈ నెల 14న నిర్వహిస్తున్న సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయంలో కవి సమ్మేళనం- ఉర్దూ ముషాయిరా ప్రముఖ విద్యావేత్త కే లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ప్రముఖ ఆధ్యాత్మిక సామాజికవేత్త ,ముస్తాక్ అభిలాష్ , పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ,రాఘవాచారి , బెక్కం జనార్ధన్ , ప్రముఖ నూరా ఫాఖీ , జనజ్వాల , చిచా పాలమూరి , జగపతి రావు ,బోల యాదయ్య , ఖలీల్ ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ మతం కంటే ముందు మనుషులని, మానవత్వమే సమాజ ప్రగతికి దోహదపడుతుందని తెలిపారు. సామాన్యమైన ప్రజల్లో కవులు విశిష్టత కలిగిన వారని మతాల నధిగమించి మానవత్వాన్ని ఆవిష్కరించే దృక్పథం కవులకు ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో సామరస్య లౌకిక ప్రజా జీవనాన్ని కోరుకునే వారే అధికంగా ఉన్నారని తెలిపారు. మతోన్మాదుల శిబిరంలో ఉన్న వారు కూడా సత్యాలు తెలుసుకుంటున్నారని, వాళ్లు మనుషులేనని, వాళ్ళలో మార్పు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని సాహిత్య కారులు ఇవాళ దేశానికి అవసరమైన స్నేహపూర్వకమైన ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే లక్ష్యంతో సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. సాహిత్య కారుల ఈ కృషిని మహబూబ్‌నగర్ జిల్లా స్వాగతిస్తుందని, రచయితలకు సాహిత్యకారులకు ఆతిథ్యానిస్తుందని వారు తెలిపారు. ధార్మిక గ్రంథాలలో సెక్యులరిజమే ఉందని, మత ఉన్మాద చర్యలకు తావు లేదని శ్రీ ముస్తాక్ అభిలాష్ గారు తెలిపారు. ధార్మిక గ్రంథాల యడల మిడిమిడి జ్ఞానం ఉన్నవాళ్లే మతోన్మాద చర్యలను ప్రోత్సహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లభాపురం జనార్ధన్, మౌలానా నాసర్, పులి జమున గారు, హనీఫ్ అహమ్మద్ గారు, శ్రీమతి శాంతా రెడ్డి గారు, సత్యవతి గారు, పరిమళ్ గారు తదితర 28 మంది కవులు కవితా గానం చేశారు.

నిందితుల రిమాండ్ : ఎస్పీ



నవతెలంగాణ - జడ్చర్ల

సైబర్ దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ జానకి తెలిపారు. వివరాల్లోకి వెళితే జడ్చర్ల పట్టణంలోని జవహర్ సునీల్ బాదేపల్లిలోని బాబి స్ట్రీట్ కి చెందిన వ్యక్తికి గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుంచి గ్రోవెన్షన్ మీడియా ఎఫ్ ఎక్స్ 972 దాని నమ్మి లింక్ క్లిక్ చేయడంతో వివిధ టాస్క్ ల ద్వారా మొత్తం రూ.36, 201080 కోల్పోవడం జరిగింది. ఎంతకీ డబ్బులు వేయకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి ఏప్రిల్ 11వ తేదీన జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగిందని తెలిపారు. విచారణలో భాగంగా డిసెంబర్ 7న నమ్మదగిన సమాచారం ప్రకారం.. సిద్దిపేట పట్టణానికి వెళ్లి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన మహమ్మద్ సమీరుద్దీన్ పరారిలో ఉన్నాడని, ఆయన అనుచరులు మహమ్మద్ అబ్దుల్ ఫహద్, మహమ్మద్ సమీ యుద్దీన్, వల్లోజు శిరీష్ కుమార్ ,సయ్యద్ ముస్తఫా రాజా కాద్రి ల ను సిద్దిపేటలో పట్టుకున్నట్లు తెలిపారు. వీళ్లంతా కలిసి అమాయక ప్రజలకు లోన్ యాప్స్, గూగుల్ రివ్యూస్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ వంటి పేర్లతో లింకులను వాట్సాప్ ఇన్‌స్టాగ్రామ్ ,ఫేస్బుక్, టెలిగ్రామ్ వంటి యాప్స్ ద్వారా లింకులు పంపించి వారిని మోసం చేసి వారి అకౌంట్లో నుండి డబ్బులు లూటీ చేస్తున్నారన్నారు . సైబర్ సెక్యూరిటీ అధికారు ల సహయంతో జడ్చర్ల పోలీసులు నిందితులను శనివారం సిద్దిపేటలో అరెస్టు చేసి వారి నుంచి సెల్ఫోన్లను, వారి బ్యాంక్ అకౌంట్ లను ఫ్రీజు చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు , జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ జడ్చర్ల పట్టణ ఎస్సై ఎం శివానంద్ గౌడ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఈజీ మనకోసం తెలియని యాప్స్ లింకులు ఓపెన్ చేయకూడదని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి ఎంత అవగాహన కల్పించిన కూడా మోసాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రజలే అప్రమత్తంగా ఉండి ఎలాంటి కొత్త లింకులను కొత్త ఫోన్ నెంబర్లను లిఫ్ట్ చేయొద్దని జాగ్రత్త వహించాలని కోరారు

ధాన్యానికి మద్దతు ధర

- చైర్మన్ హరలింగం , వైస్ చైర్మన్ తులసీ రామ్ నాయక్



నవతెలంగాణ - నవాబ్‌పేట

రైతుల ధాన్యానికి సరైన మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసీ రామ్ నాయక్ అన్నారు. ఆదివారం బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ వారు మార్కెట్ యార్డు సెక్రెటరీ రమేష్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లోకి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని ప్రతి గింజను మార్కెట్ లో కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు .ధాన్యం గ్రేడ్ పాయింట్లు బట్టి ధరను కేటాయించి కొనుగోలు చేసేవిధంగా మార్కెట్ యార్డు కార్యదర్శి రమేష్‌కుమార్‌కు పలు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి అవకతవకలు జరిగినట్లు తెలుస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మార్కెట్ యార్డులో శిథిలావస్థకు చేరుకున్న భవనాలను పరిశీలించి నూతన భవనాలను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నూతన షెల్టర్లు(భవనాలు) నిర్మించేందుకు,గోదాం నిర్మాణం కోసం ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.రైతులు తమ సమస్యలను నేరుగా తమను సంప్రదించాలని ,ఎలాంటి సమస్యలు ఉన్నా తెలుసుకొని వారి నుంచి సూచనలను సలహాలను తెలుసుకొని వీలైనంత త్వరలో పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు ,చిర్ర సత్యం నీలకంఠ, శ్రీనివాస్, శివ కుమార్ , బంక ఆంజనేయులు, నర్సింహులు , రాము , బంక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సోనియా గాంధీ..

జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవాలి

- డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ప్రదాత, ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకోవాలని డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. గ్రామ, మండల కేంద్రాలు, నియోజకవర్గాల్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉద యం 10.30 గంటలకు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుగుతాయని, పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆదివారం సంతలో అన్నదానం



నవతెలంగాణ - నవాబ్‌పేట

జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నవాబుపేట మండల కేంద్రానికి సంతకు వచ్చే వివిధ గ్రామాల నుంచి తం డాల నుంచి దాదాపు 70 గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఏర్పాటు చేసిన అన్నదానం ఆదివారం విజయవంతంగా ముగిసింది. అందులో భాగంగా జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి దంపతులు 31 వ వివాహ వేడుకను జేకే ట్రస్ట్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సంతకు వచ్చే ప్రజల మధ్యలో ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారిని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దీవించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల తమ కుటుంబం దీర్ఘాయుష్షు లభిస్తుందని పలువురు కొనియాడారు.

చెంచుల తరలింపునకు.. రంగం సిద్ధం

- చివరిదశకు చేరిన చెంచుల తరలింపు
- మైధాన ప్రాంతాలకు వెల్లడానికి సిద్ధంగా 417 కుటుంభాలు
- బలవంతంగా రాసుకున్నఅంగీకార పత్రాలు
- ఒక్కోకుటుంబానికి రూ.10 లక్షల పరిహారం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పులుల రక్షణ కోసమో లేక చెంచులను తరలించాలన్న దురుద్దేశ్యంతోనో కాని ఆదివాసీ గిరిపుత్రులను అడవి నుండి బయటకు గెంటే కుట్రలకు తెరలేపారు. స్వచ్ఛందంగా అడవిని వీడే వారినే తరలిస్తామని బయటకు చెబుతున్నా... అధికారుల వ్యవహారం అందుకు బిన్నంగా కనిపిస్తోంది. బలవంతంగా అడవి బిడ్డల చేత అంగీకార పత్రాలు రాయించుకొని కుటుంభాన్ని యూనిట్‌గా చేసి పరిహారం సాగు భూమి ఇస్తామని సాకు చూపి అమాయక ప్రజలను అడవికి దూరం చేస్తున్నారు. అధికారుల వివరణ ప్రకారం చివరి దశకు చేరుకున్న తరలింపు ప్రక్రియ మరో 10 రోజుల్లో బయటకు పంపేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నారని తెలుస్తోంది. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రబాద్ దట్టమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని రిజర్వు ప్రాజెక్టుగా ప్రకటించారు. ఇక్కడ పెద్దపులలతో పాటు అడవి జంతువుల రక్షణే లక్ష్యంగా ఈ ప్రాంతాన్ని ఎంచు కున్నారు.



అటవీ ప్రాంతంలో మనుషులకు జంతువులకు వలసలు కొత్తకాదు. నల్ల మల అడవిలో వందల ఏళ్ల నుండి చెంచులు అక్కడే జీవనం సాగిస్తున్నారు.య ఈ ప్రాంతానికి మైదాన వాసులు సైతం కొందరు వలస వచ్చారు. ప్రధానంగా కొల్లంపెంట, కొమ్మనిపెంట, రాయలేటిపెంట, తాటి గుండాలకు చెందిన చెంచులు మాచారం, వటవర్లపల్లి సార్ల పల్లి, కుడిచింతలబైలు తధితర 75 పెంటల్లో 10 వేల మంది చెంచులు ఈ అటవీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్నారు. గిరిజనేతరులు మరో 50 వేల మంది అటవీ ప్రాంతాన్ని ఆదారం చేసుకొని జీవిస్తున్నారు. వీరిని ఇక్కడి నుండి ఖాళీ చేయించి వీరికి పరిహారం డబ్బు, సాగు భూమి రూపంలో ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. బార్య భర్తలు వారికి 18 ఏళ్లలోపు పిల్లలు ఉన్న వారిని ఒక కుటుంబంగా పరిగనించి రూ. 15 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించారు. దీన్ని ఒప్పుకోని వారికి ఐదు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని నిర్ణయించారు. వీటితో పాటు ఇల్లు, బడి, అంగన్‌వాడీ, వైద్యాలయం, రోడ్లు, డ్రైనేజి తరధితర 15 రకాల మౌళిక వసతులు కల్పించి చెంచు పెంటలను ఖాళీ చేయించాల్సి ఉంది. ఇప్పటికే కుడి చింతల బైలు, సార్లపల్లి, కొల్లంపెంట, తాళ్లపల్లి తధితర చెంచు పెంటల నుండి లిఖిత పూర్వకంగా అంగీకార పత్రాలను రాయించుకున్నారు. మొదట ఆర్డీఓ, కలెక్టర్, చీప్‌సెక్రటరీ, ఫారెస్టు సెక్రటరీ తధితర సభ్యులతో ఒక కమిటి పరిశీలన చేస్తారు. ఇప్పటికే ఈస్థాయిలో పరిశీలన పూర్తయ్యి స్టేట్ లేవల్ కమిటి నుండి అనుమతులు రావాల్సి ఉంది. అది పూర్తయితే వెను వెంటనే చెంచు పెంటలను తరలిస్తారు. ఈ నాలుగు పెంటల్లో మొత్తం 417 మంది చెంచులు ఉంటారు. వీరిలో 250 మందికి ఐదు ఎకరాల చొప్పున సాగు భూమి మరో 165 మందికి డబ్బులు ఇచ్చేందుకు అంగీకారం కుదిరిందని అధికారులు చెబుతున్నారు. ఇద్దరు గిరిజనేతరలు సైతం సాగు భూమి ఇవ్వాలని కోరుతున్నారు. అయితే ఈ ప్యాకేజీలో వారికి సహాయం అందుతుందో లేదో చూడాలి. 250 మందికి సాగు భూమి అందుబాటులో లేదు. ఫారెస్టు భూమిని రెవెన్యూ భూమిగా మార్చి వీరికి పట్టాలు ఇవ్వాల్సి ఉంది. విచారణ చేసే సమయంలో చెంచులను ఎవరితో కలవకుండా గుట్టుచప్పుడు కాకుండా మాట్లాడి అంగీకార పత్రాన్ని రాసుకున్నట్లు చెంచులు ఆరోపిస్తున్నారు.

సాగు భూమి ఇచ్చినా.. ఇక్కడే ఉంటాం..

మాకు ప్రభుత్వం సాగుభూమి ఇస్తామని చెబుతున్నారు. ఇన్ని రోజులు మేము కష్టాల్లో ఉంటే మాదిక్కు మళ్లి చూడలేదు. ఇప్పుడు సాగుభూమి ఆర్థిక సహాయం అంటూ నమ్మిస్తున్నారు. మాకు సాగు భూమి ఇచ్చినా అడవిని వీడి వెళ్లం.

- మల్లయ్య, సార్లపల్లి, నల్లమల చెంచు

మాకు ఇక్కడే ఇండ్లు కట్టించి ఇవ్వండి..

వందల ఏళ్ల నుంచి ఇక్కడ కష్టాలు పడుతుంటే ఏనాడు ఇల్లు ఇస్తామని చెప్పలేదు. గాలికి,వానకు, చలికి వణుకుతుంటే ఏనాడుడూ మా దగ్గరకు రాలేదు. ఎన్నడూ లేని ప్రేమ మా మీద ఇప్పుడెందుకు కల్గిందో... మా మీద మీకు అభిమానం ఉంటే ఇక్కడే ఇండ్లు నిర్మించి ఇవ్వండి.

- మల్లవ్వ, కుడిచింతల బైలు, నల్లమల అడవి చెంచు మహిళ.

బలవంతం ఏమీ లేదు..?

చెంచు పెంటల నుంచి చెంచులను బలవంతంగా తలించడం మా ఉద్దేశ్యం కాదు. వారి అంగీకారం మేరకే మైదాన ప్రాంతాలలో ఆవాసం కల్పిస్తున్నాం. ప్రతి కుటంభానికి రూ. 15 లక్షలు లేక ఐదు ఎకరాల సాగు భూమి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. ఒక కుటుంభంలో నలుగురికంటే అధికంగా ఉండి 18 ఏళ్లపైబడిన వారుంటే వారిని రెండు కుటుంభాలుగా పరిగణిస్తాం. అడవిలో మృగాల నుండి కాపాడటానికే మేము చెంచులను తరలించేందుకు ప్రయత్నిస్తున్నాం. మరో 20 రోజుల్లో చెంచులను తరలించే అవకాశం ఉంది.

- రోహిత్ గోపిడీ, డీఎఫ్ఓ, నాగర్‌కర్నూల్ జిల్లా .

మతవిద్వేశ శక్తుల నుంచి..

తెలంగాణను కాపాడుకుందాం

- భూపాల్ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, సీపీఐ, సీపీఐ ఎంఎల్, మాస్‌లైన్ నాయకులు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మత విద్వేశ శక్తుల నుంచి తెలంగాణను కాపాడుకుందాం.. ఉగ్రరూపంలో హిందూఫాసిజం ప్రశ్నించిన వారిని ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తున్నారని, లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు భూపాల్, మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణ, సీపీఐ రాష్ట్రకమిటీ సభ్యులు పరమేశ్వర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన విద్వేశ శక్తుల నుంచి తెలంగాణను కాపాడుకుందాం అన్న అంశంపై జరిగిన సెమినార్‌లో వారు పాల్గొని ప్రసంగించారు.. రాజకీయాలలో మతాన్ని వాడకుండా ఉంటేనే నిజమైన లౌకిక ప్రజాస్వామ్యం అవుతుందని గుర్తు చేశారు. న్యాయవ్యవస్థ, దేశరక్షణ, విద్య తధితర అన్ని రంగా లలో ఆర్‌ఎస్‌ఎస్ బావజాలం కల్గిన వారిని భర్తీ చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తీర్పులే అందుకు ఉదాహరణగా చెప్పవచ్చని అన్నారు. సనాతన ధర్మంపేరుతో మను ధర్మశాస్త్రాన్ని అమలు చేస్తూ... కులమతాలను పెంచి పోషిస్తున్నారని దుయ్యబట్టారు. సైద్ధాంతికంగా ప్రజలకు అవగహన కల్గిన నాడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందన్నారు. బైంసా, జైపూర్, హైదరాబాద్ మేదక్, సంగారెడ్డి, నిజంబాద్ వంటి నగరాలలో మత ఘర్షనలు సృష్టించి బీజేపీ రాజకీయ లబ్ది పొందాలని చూడటం అత్యంత దారుణం అన్నారు. సనాతన దర్మాన్ని ప్రశ్నించిన తమిళనాడు సీఎం కుమారుడు స్టాలిన్ తలకాయ నరికి తీసుకరమ్మని ఆజ్ఞాపించారంటే మతం ఎంత ఉగ్రరూపంలో ఉందో మనకు తెలుస్తోందన్నారు. మత ఘర్షనలు సృష్టించి ప్రజాసమస్యలను గాలికి వదలివేస్తున్నారని వారు అన్నారు.మత ప్రయోగం వచ్చే స్థానిక ఎన్నికల్లోనూ.. అమలు చేసే అవకాశం ఉందన్నారు. రోడ్లను మైనింగ్, అమ్మేస్తూ... వార్తలను రాసే మీడియాను సైతం తమ చెప్పుచేతల్లో పెట్టుకున్నారని వారు అన్నారు. కేంద్రం రూ. 20 లక్షల కోట్లు పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి రైతులకు మొండి చేయిచూయించిందన్నారు. ఈ పదేళ్ల కాలంలో కార్పోరేటు శక్తులు 95 శాతం బీజేపీ వైపు వెళ్లి అప్రజాస్వామిక విధానాలు సక్రమంగా సాగేందుకు కార్పోరేటు శక్తులు తమ మార్గం సుగమం చేసుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అరాచక పాలన సాగిస్తున్న బీజేపీ నియంత్రించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రేక్షక పోషిస్తున్నాయని బీజేపీ గద్దే నెక్కడానికి పరోక్షంగా ఈ రెండూ కారణం అవుతున్నాయని వారు గుర్తు చేశారు. మత విద్వంసం సృష్టించే బీజేపీ అత్యంత ప్రమాధ కారి దీన్ని అడ్డుకట్ట వేయడానికి ప్రతి ఒకరు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. దేశభక్తి ముసుగులో బీజేపీ చేసే అరాచకాలను ఉమ్మడిగా ప్రతిఘటించాలన్నారు. ఎవరు ఏమతం అయినా స్వీకరించవచ్చు అన్న ప్రాథమిక సూత్రాన్ని మరిచి పోతున్నారని అన్నారు. హిందూ మత చాందస వాదుల గురించి మాట్లాడితే ఉగ్రవాదులుగా ముద్ర వేసి జైలుపాలు చేస్తున్నారని వారు అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్లకాలంలో ప్రజాస్వామిక, లౌకిక, మేదావులపై దాడులు పెరిగా యని ఆవేదన వ్యక్తం చేశారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చిన కమ్యూనిష్టులపై కాన్పూర్ కుట్ర కేసులు పెట్టారని బీజేపీకి దేశచరిత్ర లేదన్నారు. చరిత్ర హీనులుగా ఉన్న ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీలు కలిసి బీజేపీ నడిపిస్తున్నాయని రాబోయే కాలంలో కమ్యూనిష్టులు ఉమ్మడిగా ఉద్యమాలు చేసి బీజేపీ మత పాలనకు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, మాస్‌లైన్ కార్యదర్శి రాంచందర్ పాల్గొన్నారు.

అవార్డులు ప్రభుత్వానికి.. అప్పులు సర్పంచులకు

- సర్పంచుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జయలక్ష్మి



నవతెలంగాణ- నారాయణపేట

అవార్డులు ప్రభుత్వానికి.. అప్పులు మాత్రం సర్పంచులకు మిగిల్చారని సర్పంచుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, కోటకొండ తాజా,మాజీ సర్పంచ్ జయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.రెండేళ్ల క్రితం సర్పంచులుగా ఉన్న గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల మీద ఒత్తిడితో అనేక గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మన ఊరు -మన బడి, స్మశాన వాటిక లాంటి పనుల కోసం అప్పులు తెచ్చి పూర్తి చేసినట్లు తెలిపారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందని, కానీ అప్పటి సర్పంచులు అప్పులు తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధి కోసం పనులు చేస్తే సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోగా అప్పులు మిగిల్చిందని తెలిపారు. రాష్ట్రంలో 70శాతం గ్రామ పంచాయతీలకు 30 నుంచి 40 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉండగా కొంతమంది సర్పంచులకు రూ.60 నుంచి 70 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉందన్నారు. అప్పటి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బిల్లులను ఆపేసిందని వాపోయారు. పెండింగ్‌లో పెట్టి రెండేళ్ళ గడుస్తుందని, తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టడంతోనే సరిపోతుందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు బిల్లులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో రాష్ట్రంలో కొందరు సర్పంచులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు లేకపోలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని, అప్పట్లో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సర్పంచులకు వెంటనే బిల్లులు విడుదల చేస్తామని చెప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటికీ తాజా, మాజీ సర్పంచు లకు రాష్ట్ర వ్యాప్తంగా వారు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్న దుస్థితి కొనసాగుతుందన్నారు.దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల సంఘం పిలుపు మేరకు సోమవారం ఛలో అసెంబ్లీ కార్యక్ర మాన్ని జిల్లా మండలాల వ్యాప్తంగా ప్రతి ఒక్క తాజా మాజీ సర్పంచులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, గ్రామ పంచాయతీ శాఖ మంత్రి సీతక్క స్పందించి తాజా, మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ - మక్తల్

అక్రమంగా బొలెరో వాహనంలోతరలిస్తున్న రేషన్ బియ్యంను మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ వద్ద ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు చెప్పారు. మొత్తం 21 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేసి రెవెన్యూ అధికారుల పంచనామా మేరకు రేషన్ బియ్యం తరలిస్తున్న విరేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి , దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ , కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తిరుపతి రెడ్డి ఈ నెల 15న జరగబోయే మక్తల్ పడమటి ఆంజనేయస్వామి వారి బ్రహ్మో త్సవాలకు హాజరుకావాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఆహ్వానించారు . ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బాల కృష్ణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ యాదవ్, శుభోదయ రాములు , అలయ ధర్మకర్త ప్రాణేష్ చారి , నెరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హంపీ పీఠాధిపతికి ఘన స్వాగతం



నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని ఆదిశిలాక్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో మహా కుంభాబాషేకం, ప్రతిష్టలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం హంపీ పీఠాధిపతులు విద్యా రణ్య భారతిస్వామి ఆధ్వర్యంలో శివాలయంలో మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు స్వామిజీకి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో జరిగిన హోమం కార్యక్రమంలో స్వామి చేతుల మీదుగా పూర్ణాహుతి కార్యక్ర మాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మంలో శేషదాసవంశీయులు దీరేం ద్రదాస్, అలం పూర్ ఆలయ అర్చకు లు విక్రాంత శర్మ, బాసర ఆలయ అర్చ కులు బాల కృష్ణ, మధు సూదనా చారి, రమేష్, శశాంకదాస్, రవి, పట్వారి అరవింద రావు, బాబురావు, చంద్ర శేఖర రావు, వెంకో బారావు, నాగరాజు శర్మ, కైలాసరావు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-మల్దకల్

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తుమ్మల చెరువు శివరాజ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు మేని ఫెస్టోలో పొందుపర్చిన విధ ంగా ఉచిత బస్సు ప్రయాణం , చేయూత పింఛన్ , 2016 చట్టం అమ లు, ఇందిరమ్మ గృహాలు , ఐదు శాతం రిజర్వేషన్ డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదిన సంద ర్భంగా అమలు చేయాలని అన్నా రు. కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్నదని, ఇచ్చిన హామీలు అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలోని 30లక్షల మంది దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నిప్పంటించుకొని.. వ్యక్తి మృతి

మహమ్మదాబాద్ :

గుర్తుతెలియని వ్యక్తి ఒంటికి నిప్పు అంటించుకొని మృతి చెందిన ఘటన మండలంలోని ముందలి తండా శివారులో చోటుచేసుకుంది. ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ముందల తండా గ్రామ పంచాయతీ పరిధిలో వైకుంఠధామం వద్ద ఓ వ్యక్తి నిప్పు అంటించుకుని ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా కొనావుపిరితో ఉండడంతో అంబులెన్స్ లో మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడని తెలిపారు. మృతుడి వయసు 30 నుంచి 35ఏళ్ల మధ్యలో ఉన్నట్లు తెలిపారు. సుమోటుగా దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరు



కలెక్టరేట్ కార్యాల ముట్టడిని జయప్రదం చేయాలని చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే.రాజన్న రైతులకు పిలుపు నిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో కలెక్టర్ కార్యాలయ ముట్టడి కరప త్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు రైతుల సమస్య పరిష్కారం కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడ్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని చెరుకు రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ధర్మపురం, పెద్దకడు మూరు, చిన్నకడుమూర్, కొత్తపల్లి, బెక్కరపల్లి, గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మహేంద్ర, తిరుపతయ్య, అరుణ్‌కుమార్, చారి, వెంకటేశ్వర్ చారి, సత్యరెడ్డి, ఎం.శ్రీను, నరసింహయ్య, కృష్ణయ్య, నర్సింలు రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ -మదనాపురం



కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన జయ ప్రకాష్‌ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెన్న గారి మహేష్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జానకిరామ్, కావలి అశోక్ కుమార్, క్రాంతి కుమార్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బార్
- పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి : జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ. జబ్బార్

నవతెలంగాణ- పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ.జబ్బార్ డిమాండ్ చేశారు. పాన్గల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఆంజనేయులు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జబ్బార్‌తో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యాయన్నారు. బీజేపీ పాలలో ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. 11 సంవత్సరాల కాలంలో మతాలు కులాలు పేరుతో చిచ్చుపెట్టి దేశాన్ని విడగొడుతున్నారని విమర్శించారు. బీజేపీ పాలన కార్పొరేట్ శక్తులను కోసమే పనిచేస్తుంది తప్ప సామాజిక వర్గాలు, రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగుల పరిష్కారం కోసం పని చేయకుండా కులాలు మతాలు పేరుతో చిచ్చుపెట్టి దేశాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రజా సంఘాలను ఐక్యపరిచి పార్టీ బలోపేతం కోసం పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. రెండు ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి ఎం బాల్య నాయక్ మాట్లాడుతూ పాన్గల్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త నిరంతరం పోరాటాన్ని కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలంగా ఉన్న దగ్గర సర్పంచులు, అనేక గ్రామాల్లో వార్డు సభ్యులు గెలుపు మీద కేంద్రీకరించి ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు జి.వెంకటయ్య, ఎం.వెంకటయ్య, కే.అనిత, ఆంజనేయులు, జములయ్య, భగత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ కృషి

- ఎమ్మెల్యే జీ.మధుసూదన్‌రెడ్డి
- అంబులెన్స్ ప్రారంభం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ -మదనాపురం

రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం మెరుగుపడాలనే ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం అంబులెన్స్‌ను వైద్య అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షతగాత్రులను వైద్యంకోసం తరలించేందుకు అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో కుంటుపడిన వైద్య రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళిస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వైద్యారోగ్య శాఖపై ఏకంగా రూ.10వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 5లక్షల నుంచి 10 లక్షల కు పెంచామని, ఆరోగ్య సబ్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలకు 500 కోట్ల రూపాయలు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. త్వరలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి, మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 2 వేల కోట్ల రూపాయలతో కొత్త ఉస్మానియా హాస్పిటల్‌కు శంకుస్థాపన చేసుకోబోతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, డైరెక్టర్లు, మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, నాయకులు రవీందర్ రెడ్డి,నాగన్న యాదవ్,ఖాజా మైనద్దీన్,వాకిట సత్యం,శ్రీదర్ రెడ్డి,డాక్టర్ పరిమళ,డాక్టర్ భవాని రెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల, కేజీబీవీలపై ప్రభుత్వం అశ్రద్ధ

- బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు హేమంత్



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాలు, కేజీబీవీల్లో ఆహార నాణ్యత లోపం, అవకతవకలు ఉన్నాయని బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు హేమంత్, వనపర్తి ఇన్చార్జ్ శివప్రసాద్ విలేకరుల సమావేశంలో అన్నారు. ఆదివారం నాడు వనపర్తి జిల్లా పరిధిలోని నాగవరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా గురుకులబాటకు సంబంధించి వనపర్తి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఉన్న అన్ని ఎస్సి, ఎస్టీ ,బీసీ, గురుకులలలో , కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాఫూలే లను సందర్శించడం జరిగిందని అక్కడ ఉన్నటువంటి ఆహారం నాణ్యత లోపాలను దానగారాలను కూరగాయలన్నిటిని పరిశీలించి వాటి అవకతవకలను ఒక నివేదిక తయారుచేసి దానిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా నివేదికను తయారుచేసి దానిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పైమెంట్ దృష్టికి తీసుకొచ్చే విధంగా , కఠిన చర్యలు తీసుకుంటామని, రానున్న రోజుల్లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ బీ ఆర్ ఎస్ వి దళం బలంగా మారి ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రులను ఎక్కడ తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేస్తామని వారన్నారు. ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ విఫలం అని వారన్నారు ఈ కార్యక్రమంలో గురుకుల బాట వనపర్తి ఇన్చార్జ్ శివప్రసాద్, రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్, మైనార్టీ నాయకులు ముద్ద సీర్, అబ్దుల్ అలీమ్, సంచాలకులు అమరేందర్ ,లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్ , అఖిలెంధర్ ,నాగరాజు ,మన్సూర్ ,మహేష్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

నిప్పుతో.. నిస్సారం..

- యాసంగి సాగు కోసం వరి కొయ్యలకు నిప్పు
- వాయు కాలుష్యంతో పాటు తగ్గనున్న భూసారం
- పంటల దిగుబడిపై ప్రభావం
- హెచ్చరిస్తున్న వ్యవసాయాధికారులు



వానకాలంలో సాగు చేసిన వరి పంట కోతలు పూర్తయ్యాయి.. దీంతో యాసంగి సాగుకు సిద్ధమౌతున్న రైతన్నలు వరి కొయ్యలకు నిప్పంటిస్తున్నారు.. దీంతో వాయు కాలుష్యంతో పాటు పొలాల్లో సారం తగి పంటల దిగుబడి తగ్గుతుందని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు.



నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలోని 14 గ్రామ పంచాయతీలో అధిక శాతం రైతులు ఖరీఫ్ సీజన్లో వరి పంట సాగు చేశారు. ఇటీవల పంట కోతలను పూర్తి చేసిన రైతన్నలు యాసంగి సాగు కోసం పొలాలను సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా వరి కోతల అనంతరం పొలాల్లోని కొయ్యలకు నిప్పంటిస్తున్నారు. దీంతో వాయు కాలుష్యంతో పాటు భూసారం తుగ్గుతుందని వరి కొయ్యలకు నిప్పు పెట్టొ దని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

నష్టమే అధికం..

వరి కొయ్యలను కాల్చితే నష్టమే తప్పా ఇలాంటి ప్రయోజనం ఉండదని నిపుణులు అంటున్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందంటున్నారు. ముఖ్యంగా భూమిలోని నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషకాల శాతం తగ్గడంతో పాటు పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతు మిత్ర పురుగులు నశిస్తాయని దీంతో పంట దిగు బడి తగుతుందంటున్నారు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే పంట అవశేషాలు కాలిపోతాయి పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. నిప్పు పెట్టడం వల్ల పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండల వంటి జీవరాసులు చనిపోయి ప్రకృతి సమతుల్యత దెబ్బ తింటుంది. పొలం గట్లు సమీపంలో ఉండే చెట్లకు వేడి తగిలి పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుందని పర్యావరణ వేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టినప్పుడు అప్రమత్తంగా ఉన్నా, గాలి అధికంగా వీచినా మంటలను అదుపు చేయడం కష్టమని దీంతో పొలాల్లో ఉండే వరి కల్లాలు లోని ధ్యానం, పక్కన ఉండే తోటలు, పశువు పాకలకలు, బోరుమోటార్లకు ప్రమాదం పొంచి ఉంటుంది.

కలియ దున్నితేనే లాభాలు

వరి కొయ్యలను నెలలో కలియ దున్నడం వల్ల సేంద్రియ, కర్బణ శాతం పెరిగి దిగుబడులు ఐదు శాతం నుంచి 10 శాతం వరకు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా మారుతుందని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. దీంతో ఎరువుల ఖర్చు తగ్గుతుంది. మొక్కలకు 2 శాతం నత్రజని, 4 శాతం ఫాస్పరస్ అదనంగా అందుతుంది. చాలామంది రైతులు వరి నాటు వేసే సమ యంలో మొదటిసారి దున్నినప్పుడు రెండోసారి దున్నినప్పుడు మధ్య నాలుగు నుంచి ఐదు రోజులు సమయం మాత్రమే తీసుకుంటారు. దీనివల్ల వరి కొయ్యలు గడ్డి కుళ్లిపోదు ఇలాంటి సమయంలో పశువులను అందులో వదిలితే అటు ఇటు తిరగడం వల్ల పొలంలో పేడ, మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతో పాటు పంట దిగుబడి పెరుగుతుంది. లేదంటే అందు లోనే కలియ దున్ని 8 రోజుల సమయం తీసుకొని 2 సారి దున్నాలి. వీలైతే మొదటిసారి రోటవేటర్‌తో దున్నితే గడ్డి కోయలు చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్ని నప్పుడు ఏలాంటి సమస్య ఉండదు. దున్నే ముందు ఎకరానికి క్వింటాల్ సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే వరి కొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. వీలుగా పచ్చిరొట్ట విత్తనాలు వేసి పెరిగిన తర్వాత కలియ దున్నితే భూమి సారవం తంగా మారుతుంది. ఎకరా పొలంలోని వరి కొయ్యలు, గడ్డిని కలియదున్నడం వల్ల దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కావున రైతులు తమ పొలాల్లోని వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా కలియదున్ని భూసారం పెంచుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.



భూ సారం తగ్గుతుంది

రైతులు హార్వెస్టర్‌తో వరి పంటను కోసే సమ యం లో పైకి కోయడంవల్ల కొయ్యలు పెద్దగా మిగలడంతో దున్నే సమయంలో నాగేండ్లకు అడ్డొస్తున్నాయని రైతులు ం తగలబెడుతున్నారు. దీనివల్ల భూమి వేడిగా మారి అందు లోని ఖనిజాలు, మిత్ర పురుగులు నశించడంతో పాటు మంటల వల్ల వచ్చే పొగతో వాయు కాలుష్యం ఏర్పడడంతో పాటు భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుంది. పంట అవశేషాలను పొలంలో కలియ దున్నడం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుంది.

-దాకేశ్వర్ గౌడ్, మండల వ్యవసాయాధికారి

రూ.136 కోట్లతో అభివృద్ధి పనులు

- మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ -వనపర్తిరూరల్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి, ఎంపీ మల్లురవి

వనపర్తి జిల్లాలో రూ.136 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆదివారం నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారం భోత్సవలు చేశారు. ఈ సందర్భంగా పెద్దమందడి మండల కేంద్రం నుంచి జాతీయ రహదారి 44 కు వెళ్ళే మార్గంలో మోజర్ల వద్ద రూ.6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు, వనపర్తి పట్టణానికి తాగునీరు అందించేందుకు రూ.1.76 కోట్ల వ్యయంతో 5 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వనపర్తి పట్టణంలోని 5, 18, 19, 20, 21 వ వార్డుల్లో రూ. 50 కోట్లతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణా నికి ఇందిరా కాలలో శంకుస్థాపన చేశారు. బుడగ జంగాల కాలనీలో రూ.70 కోట్లతోతో అమృత్ 2.0 పథకం కింద వనపర్తి పట్టణానికి నీటి సరఫరా, అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. మర్రికుంట మెడికల్ కళాశాల పక్కన రూ. 4 కోట్ల తో నూతనంగా మహిళా ఉద్యోగుల వసతి గృహ భవనాన్ని ప్రారంభించారు. మెడికల్ కాలేజ్ ప్రక్కన రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేశారు.1.10 కోట్ల వ్యయంతో పట్టణంలోని గ్రంథాలయంపై అంతస్తు భవన నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రంథాలయ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ తెలంగా అమర వీరులు, ప్రజలు ఏ లక్ష్యం కొరకు అయితే తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యము గత పది సంవత్సరాల్లో నెరవేరలేదని . ఆ నాటి ముఖ్యమంత్రి దర్శన భాగ్యం ఎవరికి కలిగేది కాదని ఆయన తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడంజరిగిందని ఆయన అన్నారు. ప్రగతి భవన్ కు ముళ్ళకంచెలు తొలగించి ఎవరైనా సరే ముఖ్యమంత్రితో కలిసే అవకాశాన్ని కల్పించామన్నారు. ఎంపీ మల్లురవి మాట్లాడుతూ, ఈరోజు వనపర్తి జిల్లాలో 136 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని. డిసెంబర్ 21న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో దాదాపు 200 కోట్ల యంఎస్‌యంఈ రుణాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందించేందుకు మెగా రుణమేళా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కపిలవాయి దిలీప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో మౌలిక సదు పాయాలు కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యం ఇచ్చేందుకు యునైటెడ్ ఇండియా వారు ఒప్పందం చేసుకున్నారని ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే మెఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాను ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అభివృద్ధి చేస్తున్నానని ఈ ఒక్క రోజే దాదాపు రూ.136 కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరి గిందని పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్యలు రాకుండా ఉండేం దుకు అమృత్ 2.0 పథకం కింద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో అభివృద్ధి చేసిన పనులకు ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకో వడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ సుబ్ర మణ్యం, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఆర్అండ్‌బీ కార్య నిర్వాక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ ఇంజనీరు మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ,మున్సి పల్ చైర్మన్ పి.మహేష్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ,వనపర్తి నంద్యాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని అంజనేయగిరి గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంధం గట్టయ్య హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చుని రాష్ట్రాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అలసత్వాన్ని నిరసిస్తూ గ్రామాల్లో మాదిగలను చైతన్యం చేస్తూ వర్గీకరణ కోసం కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ శాసనసభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని దేశంలోనే మొట్టమొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారని ఆయన గుర్తుకు చేశారు. కానీ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా జాప్యం చేస్తూ 50వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని దీనితో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇకమీదట ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతే నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడిగా బంకల రాము, సలహాదారులుగా బంకల రమేష్, అధ్యక్షుడిగా చింతకుంట హేమంత్, ఉపాధ్యక్షులుగా ద్యారపోగు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంధం హేమవర్ధన్, కోశాధికారిగా గొల్ల కుంట విజయ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జిగా బంకల రవికుమార్, కార్య దర్శులుగా బంకల రమేష్, ద్యారపోగు హేమవర్ధన్, గంధం బాలు, సభ్యులుగా బంకల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాదిగలు ,యువకులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో మంత్రి జూపల్లి

నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారు గ్రామానికి చెందిన కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బంగారి నరసింహారెడ్డి కుమారుడు శివనారాయణ రెడ్డి పర్ణికల వివాహ రిసెప్షన్ ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీడాక్టర్ మల్లురవి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి , ఎమ్మెల్యే మెగా రెడ్డి, కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతలపల్లి జగదీశ్వరరావు, డాక్టర్.పగిడాల శ్రీనివాస్, గాదెల సుధా రాణి కొప్పునూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదంబ రెడ్డి పెద్దమారు గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆల..

నవతెలంగాణ -మదనాపురం

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మదనాపురం బీఆర్ఎస్ నాయకులు ఆదివారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ జెడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అజయ్‌రెడ్డి, రాజాగౌడ్, ప్రభాకర్, అనిమోని మాసన్న యాదవ్,ఆవుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు


పెబ్బేరు పట్టణం అంబేద్కర్ కాలనీ చెందిన గాడిమూడి బాలీశ్వరమ్మ అనారోగ్యం తో మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు మంద అక్కమ్మ బాధిత కుటుంబానికి రూ. 5వేలు అందజేశారు. అలాగే 2 వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ బాలీశ్వరమ్మ అంత్యక్రియలకు తనవంతు సాయంగా రూ.2వేలు అందజేసింది.

'మాదిగలను అవమానించిన ఎమ్మెల్యే, ఎంపీ'

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు వచ్చిన ఎంపీ మల్లురవి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు శనివారం రాత్రి ఎస్సీ కాలనీలో నిద్ర చేయవలసి ఉండగా మాల మహానాడు అధ్యక్షుడు కంటే నిరంజన్ ఇంట్లో నిద్రించి మాదిగలను అవమానించారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరజ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రజలు ఏమనుకున్నా గానీ ప్రజా ప్రతినిధులు మాత్రం అందరిని సమానంగా చూడాలి కానీ తమ వర్గాన్ని ఎత్తిచూపుతూ మిగతా వారిని అవమా నించడం సరైనది కాదని ఇది ముమ్మాటికి రాజకీయ నేరమని. మాదిగలని అవమానించిన ఎంపీ దానికి సహకరించిన ఎమ్మెల్యే బహిరంగంగా మాదిగలకు క్షమాపణ చెప్పాలని మాదిగ సమాజ వర్గం, మాదిగ ప్రజలు డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలకు జవాబుదారితనంగా ఉండే ఈ ప్రజా ప్రతినిధులు గెలిచిన తర్వాత చేసినప్రమాణాలకువిరుద్ధంగప్రవర్తించినందుకుగాను రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అక్రమంగా పొందిన ఓఆర్సీని రద్దు చేయండి



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బత్తుల చిన్న హనుమంతు రైతుల నుండి కొన్న భూమి కంటే ఎక్కువగా ఆర్ఓఆర్ చేయించుకొని అక్రమంగా ఓఆర్సీ పొందినట్లు గ్రామ మాదిగ రైతులు వనపర్తి జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యుడు జేఎస్ మిషేక్ అధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతి పత్రం అందజేశారు. దుప్పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ మాదిగ మాట్లాడుతూ గ్రామంలోని 239 సర్వే నెంబర్ లో 13ఎకరాల 9 గుంటల భూమిని చిన్న హనుమంతు కొనుగోలు చేశాడన్నారు. కొంత మంది రైతులం భూమి అమ్మకుండా వ్యవసాయం చేస్తుండగా మమ్మల్ని దూషిస్తూ భూమి అమ్మాలని బెదిరింపులు చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తు న్నట్లు వెల్లడించారు. చిన్న హనుమంతు నుండి తమకు ప్రాణ హాని ఉన్నట్లు, చట్ట పరంగా అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని, అదేవిదంగా అక్రమంగా పొందిన ఓఆర్సీని రద్దు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో రైతులు శ్యాంసన్, నాగరాజు, రామచంద్రయ్య,వెంకటమ్మ,అంజయ్య ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | డిసెంబర్ 09, 2024 | www.navatelangana.com

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి దే..! : ఎమ్మెల్యే కసిరెడ్డి

- అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని క్రమశిక్షణతో ముందుకు తీసుకుపోతున్నారు



నవతెలంగాణ -కల్వకుర్తి

ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి మాజీ సీఎం కేసీఆర్ నెట్టాడని, పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ముందుకు సాగుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏడాదిలోపు 90శాతానికి పైగా పూర్తి చేయడం జరిగిందని వివరించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా రేవంత్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి పేరుతో ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంలోని దాదాపు 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు వెయ్యి కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటించిన సమయంలో దాదాపు రూ.500కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులు దాదాపు 10ఏళ్లుగా నష్టపరిహారం కోసం ఎదురు చూశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించినట్లు ఆయన స్పష్టం చేశారు.

ఉనికి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు..

అధికారం పోయిందని బాధలో కొంతమంది, ఎమ్మెల్యే పదవి దక్కలేదనే బాధలో మరి కతమంది వారి ఉనికి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని నారాయణరెడ్డి మండిపడ్డారు. పదేళ్ల అధికారంలో ఉండి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నాయకులకు ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఏమాత్రం లేదని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి విషయంలో ఏమాత్రం పట్టించుకోని నాయకులు అధికారం పోయిన వెంటనే ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. బీజేపీ విషయానికొస్తే 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏం మేలు చేశారో ప్రజలకు వివరించిన తర్వాత కాంగ్రెస్‌పై విమర్శలు చేయాలని అన్నారు. కేవలం రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన మంచి పనులను గుర్తించకపోవడం వారి అవివేకమన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గమనించాలని సూచించారు.

సబ్సిడీ స్ప్రింక్లర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సబ్సిడీ స్ప్రింగ్ క్లర్లను పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులకు స్ప్రింకర్ సేట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవిఎస్.రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, వేమారెడ్డి, బొజ్జ కృష్ణా రెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు మాజీ ఎంపీపీ ఆశీర్వాదం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పూల మల్లారెడ్డి గార్డెన్‌లో దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వన్నోజుల శేఖర్ ఆహ్వానం మేరకు మండల కేంద్రంలోని పోల మల్లారెడ్డి గార్డెన్‌లో జరిగిన శేఖర్ కుమార్తె ప్రసన్న, రాకేష్ వివాహ హాజరై నూతన వధూవరులను పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు నర్సింహాలు ఆశీర్వదించారు. అలాగే దేవుని తిరుమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వి.సత్యం, గంట్రావ్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, యాపట్ల మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బొల్లె విష్ణు, ఇరుగదిండ్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

10న 14వ గ్రామీణ ఉపాధి పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం : ఎంపీడీఓ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఎంపీడీవో కార్యాలయం హాలులో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలపై ఈనెల 10న 14వ సామాజిక తనిఖీ సమావేశాన్ని 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తనఖీలు 1-4-2023 నుంచి 31-3-2024 వరకు నిర్వహించిన గ్రామీణ ఉపాధి పనులపై సమగ్ర విచారణ చేసిన పనులపై పరిశీలన జరుగు తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తిమ్మాజిపేట ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను కమిటీ, కమిషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గోల్కొండ ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా బంగారయ్య మాదిగ, రాగి రమేష్, అధికార ప్రతినిధిగా రవిశంకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా విష్ణు మాదిగ, దొంగ మన్యంకొండ, కార్యదర్శులుగా వినోద్ మాదిగ,సభ్యులుగా తిరుపతయ్య, రమేష్, బాలస్వామి, మన్యం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ టైగర్ జంగయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ గూటం విజయ్, కో-కన్వీనర్ దశరథం, జిల్లా కన్వీనర్ కాశిం, నాయకులు దానం జగన్ రాజు జోగు దేవస్వామి, వెంకటయ్య, స్వామి, వెంకటేష్, కాళ్ళరాజు, లక్ష్మయ్య, రమాకాంత్ తదితరులు వున్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని యాపట్ల గ్రామంలో ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై గ్రామసభను నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు మాట్లాడుతూ గ్రామానికి ఉపాధి హామీ పనులు 16 పనులు మంజూరు కాగా, వాటికి గాను 19 లక్షల 25 వేల 930 రూపాయలతో పనులు చేసి ఖర్చు చేసినట్లు ఆయన గ్రామసభలో తెలిపారు. వీటిపై పలువురు పలు సందేహాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పరశురాం, ఉపాధి హామీ అధికారులు ఏపీఓ మంజుల, డీఆర్‌పీ రాములమ్మ, టీఏ శ్రీనయ్య, మాజీ సర్పంచ్ సీతారాం నాయక్, నాయకులు కృష్ణగౌడ్, జహంగీర్, శ్రీశైలం, విష్ణు, బక్కయ్య గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మరికల్‌లో ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామసభను నిర్వహించారు 2023-24 ఉపాధి హామీ పనుల గురించి హెడ్ ఆఫీసర్ బాబువివరించారు. అదేవిధంగా గ్రామస్తులు గ్రామసభలో గ్రామంలోని పలు సమస్యలను పంచాయతీ కార్యదర్శి శ్రీశైలంకు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈ గ్రామ సభకు మడ్డి ఇమాన్ గౌడు, పుట్ట రాముడు, హబీబ్ నరేంద్ర చారి, పుట్ట చిన్నయ్య బొల్లె రాములు, వడ్డే వెంకటస్వామి, నక్క స్వామి, కాకం శ్రీరాములు, దేవరపాగ స్వామి, కొల్లే ఈశ్వర్, బొల్లె జగన్, నరేష్, సలేశ్వరం, గ్రామ ప్రజలు తదితరులు సభా దృష్టికి తెచ్చారు.వీటి పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీశైలం హామీ ఇచ్చారు.

నేడు ఉపాధి హామీ పనులపై గ్రామసభ..

సోమవారం గ్రామపంచాయతీ దగ్గర ఉపాధి హామీ పనులపై గ్రామసభను నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి నాగ శేషయ్య తెలిపారు. ఈ గ్రామ సభకు ఉపాధి హామీ పథకాల అధికారులు హాజరవుతూ 2003-2004లో జరిగిన ఉపాధి హామీ పనులపై మంజూరైన డబ్బులు, చేసిన పనుల గురించి చర్చిస్తారని అందుకోసం గ్రామాల్లోని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే బీరం పరామర్శ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన చింతకుంట శ్రీనివాసులు గత కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి ఆదివారం బీరం హర్షవర్ధన్ రెడ్డి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అనారోగ్యంతో మరణించిన రాసాల కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన తుపాకుల వెంకటస్వామి భార్య వెంకటమ్మ కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. గ్రామానికి చెందిన కోళ్ల సాయికృష్ణ గత కొన్ని రోజుల క్రితం మరణించారు. వారి భార్య కోళ్ల జ్యోతిని పరామర్శించి ధైర్యం చెప్పారు. డి.వెంకటస్వామి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా సీపీఐ (ఎం)కార్యదర్శి వర్థం పర్వతాలు











నవతెలంగాణ-ఉప్పునుంతల

జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. ఆదివారం మండలం రాయిచెడు గ్రామంలో పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి హాజరై గ్రామ సభ్యులతో కలిసి మహసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న పాల్గొంటున్నారని తెలిపారు. డిసెంబర్ 14న శనివారం బహిరంగ సభకు 50మంది రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్, స్థానిక నాయకులు చంద్రయ్య, లింగమయ్య, వెంకటయ్య ఉన్నారు.

తెలకపల్లి : నిరంతరం నిరుపేద ప్రజల బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ సీపీఐ(ఎం) ఎర్రజెండా పార్టీ అని అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న వారు ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్, నాయకులు ఎం.విజయ్ గౌడు, బాబువిజయ్ గౌడ్, హమాలీ సంఘం నాయకులు శివ, అబ్బాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : ఈ నెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు కోరారు. కల్వకుర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట ఆదివారం మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య, పులిజాల పరుశురాములు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, గ్రామ శాఖల కార్యదర్శులు శ్రీనివాసులు, యాదయ్య, పరమేష్, సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు శంకర్, మహేష్, అశోక్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో మండల విశ్వసాయి సమావేశం కంబాలపల్లి మధు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు మండల కార్యదర్శి బి.బాలస్వామి పాల్గొని వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో చింత భీమరాజు, నాయకులు బాలయ్య,మల్లయ్య, హుస్సేన్ గౌడ్, సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు పరశరాములు, మీసాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : సీపీఐ(ఎం) నాగర్‌కర్నూలు జిల్లా మూడోవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో గోడ పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్, మండల నాయకులు ఎండి.లాల్ మహ్మద్, ఆంజనేయులు, భారీ మామ్, యాదగిరి, లక్ష్మయ్య మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం : జడ్చర్ల ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఇచ్చిన ప్రతి హామీ మర్చిపోకుండా అమలు చేస్తామని.. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మర్చిపోవద్దని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలంలోని ముచ్చర్లపల్లి, రాచాలపల్లి, గుండ్ల గుంటపల్లి, జకినాలపల్లి, అమ్మపల్లి తండా, ఇప్పహాడ్ తదితర గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ గ్రామానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఊర్కొండ మండలంలోని జకినాలపల్లి గ్రామ శివారులో గల తుర్కచెరువు ఆయకట్టు నిర్మాణానికి 5 కోట్ల 74 నిధులతో మంజూరైన నిర్మాణ పనులను, 12 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జకినాలపల్లి గ్రామంలోని తుర్కచెరువుకి 5 కోట్ల 74 లక్షలతో ఆయకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని.. అలాగే సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలు మంజూరు చేయించానని తెలిపారు. జకినాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు త్వరలోనే 20 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో భాగంగా ఊర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు 54.3 లక్షలు, ఊరుకొండ మండలానికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించి వాహనంలో తానే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ 108 సేవలు వినియోగించుకోవాలన్నారు. రాచాలపల్లిలో రాచాలపల్లి నుంచి మాదారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు 2 కోట్లు, గుండ్లగుంటపల్లిలో అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు, ఇప్పపహడ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు మండలంలోని లబ్దిదారులకు జూన్ నుంచి నవంబర్ వరకు 4732 మంది వినియోగదారులకు మొత్తంగా 39 లక్షల విద్యుత్ బిల్లులను ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. జడ్చర్ల నియోజకవర్గంలో జూన్ నుంచి నవంబర్ వరకు 200 ఉచిత యూనిట్ల కరెంటు ఇప్పటివరకు 54,328 మంది లబ్దిదారుల మొత్తంగా 8.65 కోట్ల బిల్లును ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మందికి మొత్తంగా 259 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే మొత్తంగా రోడ్ల నిమిత్తం పదేళ్లలో 93 కోట్లు తీసుకొస్తే, నేను మొదటి సంవత్సరంలోనే 153 కోట్లు తీసుకొచ్చానని అన్నారు. ఈ విధంగా మొదటి సంవత్సరంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని మర్చిపోవద్దని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి తీరుతుందని.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీ మాకు గుర్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి, మాజీ సర్పంచులు వీరెడ్డి పర్వత్ రెడ్డి, విజయమ్మ పాండురంగారెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, వనజ బాలస్వామి, మండల అధికారులు, ప్రజా ప్రతినిధలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ యువ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం

నవతెలంగాణ-అచ్చంపేట

డిసెంబర్ 9న ప్రతి ఏడాది అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే అవినీతి నిరోధక శాఖ వారి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడం కోసం అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం మన హక్కు.. దానిని లంచంతో కొనుగోలు చేయొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు ఏసీబీ అధికారులకు పట్టుబడిన వివరాలను నవతెలంగాణ సేకరించింది. ఈ ఏడాదిలో జనవరి నుంచి డిసెంబర్ 8 వరకు 15 కేసులు నమోదు చేశారు. వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జనవరి 20న నాగర్‌కర్నూల్ జిల్లాలో రెవెన్యూ సర్వేర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. 22న జడ్చర్ల ఎక్సైజ్ సీఐ పట్టుబడ్డారు. 29న ఐజ మండలంలో లైన్‌మెన్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఫిబ్రవరి 4న మహబూబ్‌నగర్‌లో మరో ఇంజనీరింగ్ అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. 10న మరో ఇంజనీర్ మహబూబ్‌నగర్‌లో పట్టుబడ్డాడు. మార్చి 27న నారాయణపేట జిల్లా గుండుమాల్ తహసీల్దార్ అవినీతి నిరోధక శాఖ మంత్రి, అధికారులు పట్టుకున్నారు.మే 31న వనపర్తి జిల్లాలో డీఈ, ఏఈ ఇద్దరు అధికారులు పట్టుబడ్డారు. జూన్ 12న గద్వాల టెన్త్ బెటాలియన్‌లో మరో అధికారి పట్టుబడ్డాడు. 25న నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ ఎస్సై ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. జూలై 3న వనపర్తి జిల్లా గోపాల్‌పేట తహసీల్దార్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. 25న నారాయణపేట జిల్లా మక్తల్ రెవెన్యూ సర్వేయర్ పట్టుబడ్డాడు. సెప్టెంబర్ 3న ఇన్‌కాంటాక్స్ ఆఫీసర్ మహబూబ్‌నగర్‌లో పట్టుబడ్డాడు. అక్టోబర్ 21న వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు.నవంబర్ 7న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు.నవంబర్ 18న పంచాయత్ రాజ్ ఇటిక్యాల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు.

అధికారులతో పని చయించుకోవడం మీ హక్కు..



ప్రభుత్వ శాఖల అధికారులతో పనిచేయించుకోవడం మీ హక్కు. దానిని లంచంతో కొనుగోలు చేయొద్దు. ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడొద్దు. లంచం అడిగిన అధికారుల వివరాలను అవినీతి నిరోధక అధికారులకు ఇవ్వండి వారి భరతం పడదాం. పట్టుబడిన సందర్భంలో అధికారుల కుటుంబాలు అవమానాలకు గురవుతున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి. అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. జనవరి నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 15 కేసులు నమోదు చేశాం.

- బాలకృష్ణ, ఏసీబీ డీఎస్పీ, మహబూబ్‌నగర్ జిల్లా.

రుణమాఫీ కానీ రైతులకు వెంటనే మాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సి.బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నాలుగు విడతల్లో దాదాపుగా 21 వేల కోట్లు మాఫీ చేశారని మిగతా 20 లక్షల మందికి దాదాపుగా 11 వేల కోట్ల రూపాయలు మాఫీ చేయాల్సి ఉందన్నారు. వివిధ సాంకేతిక కారణాలతో మాఫీ కాని రైతులు చిన్న సన్నకారు పేద దళిత గిరిజన బలహీన వర్గాల వారు ఎక్కువగా ఉన్నారని రాజాపూర్ గ్రామానికి చెందిన చికిరాల చెన్నయ్య అనే రైతుకు రూ.లక్ష 60 వేల మాఫీ రావాల్సి ఉండగా రెండో విడతలో ఒక్క రూపాయి మాత్రమే మాఫీ అయిందన్నారు. కొందరి ఆధార్ కార్డులు ఇంకొకరికి లింకయ్యాయని, రేషన్ కార్డులో పేరు తప్పుగా ఉందని, పట్టాదారు పాస్ బుక్‌లో బ్యాంక్ అకౌంట్‌లో పేరు తేడా ఉందని రకరకాల సాంకేతిక కారణాలతో మాఫీ అందక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రుణమాఫీ కానీ చాలామంది రైతులు మండల వ్యవసాయ అధికారులకు గ్రీవెన్స్‌లో దరఖాస్తులు చేసుకున్న నేటికీ మాఫీ కాలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని అన్ని రకాల సాంకేతిక కారణాలు సరిచేసి వెంటనే అర్హత ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్ బాలరాజు నాయకులు సత్యం శివరాములు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

- ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డీ.ఈశ్వర్



నవతెలంగాణ-కొల్లాపూర్

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డీ.ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని రాఘవేంద్ర రైస్ మిల్ ఆవరణలో హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44కార్మిక చట్టాలను మార్చి సంపన్న వర్గాలకు అనుకూలంగా నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్లకు కట్టబెట్టిందని దుయ్యబట్టారు. అదేవిధంగా హమాలీలు రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెన్యువల్స్ రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమన్నారు. హమాలీ కార్మికులకు అడ్డాలు గాని, విశ్రాంతి భవనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలలో భాగంగా ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చేయకుంటే హమాలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అమాలి సంఘం అధ్యక్షులు ఈదన్న, కార్యదర్శి సత్యనారాయణ, హమాలీ కార్మికులు సంగేమ్, ఎల్లయ్య, పక్కీర, రాముడు, రామకృష్ణ, సహదేవ్, పి రాముడు తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు.. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-అచ్చంపేట

అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) అనుబంధ సంఘాలు మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయతీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని (టీఎన్జీవో) తెలంగాణ భవనంలో సీఐటీయూ జిల్లా నాయకులు బి.రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం 29 కార్మిక చట్టాలను కాలరాసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చిందని అన్నారు. వీటిని ప్రజాస్వామ్య దేశంలో ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈనెల 14, 15తేదీలలో అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయా లని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎం.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్, పదరా, అమ్రాబాద్, అచ్చంపేట మండలాల ఏరియా కార్యదర్శి ఎస్.మల్లేష్, కార్మికులు ఎస్.పార్వతమ్మ, ఎం.సైదమ్మ, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల, రజిత, శివ, లీల, మిడ్ డే మిల్స్ కార్మికులు రాములమ్మ, గోరెమ్మ, మంగమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు జి.వేమయ్య, నిరంజన్, ఇసాక్, శ్రీను, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఎస్.పార్వతమ్మ రేవతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో.. సామాజిక పోరును ఉధృతం చేయాలి

- డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్

నవతెలంగాణ-తాడూర్

రాజ్యాంగ నిర్మాత భారత రత్న తాడిత పీడిత ప్రజానీకం కోసం జీవితం అంకితం చేసి న మహాను భావుడు దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ పోరాటస్ఫూర్తితో సామాజిక పోరును ఉధృతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ పిలుపునిచ్చారు. ఆదివారం తాడూరు మండలం అంతారం గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ నేటికీ దేశంలో రాష్ట్రంలో అసమానతలు అస్పృశ్యత ఆర్థిక దోపిడీ కొనసాగడం పాలకవర్గాలకు సిగ్గుచేటు అన్నారు.ఆయన వర్ధంతి, జయంతిలకు పూలమాలలు వేసి చేతులు దులుపుకోవడం తప్ప దళిత జాతి అభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్నది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం రూ.12 లక్షలు ప్రతి కుటుంబానికి అర్హులకు చెల్లించాలని ఆ పథకాన్ని తక్షణమే ప్రారంభించాలని ఆయన డిమాం డ్ చేశారు. నేడు అంబేద్కర్ స్ఫూర్తితో అలాంటి ఉద్యమాలకు దళితులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా సలహాదారు మోహన్, మండల ఉపాధ్యక్షులు పల్లె రాజు, ఆంజనేయులు, కృష్ణయ్య, హనుమంతు, వెంకటయ్య, శ్రీను, కృష్ణమ్మ, మైసమ్మ, బక్కమ్మ తదితరులున్నారు.

పాలే రఘువర్మకు బెస్ట్ షార్ట్ ఫిలిం స్పెషల్ జ్యూరీ డైరెక్టర్ అవార్డు

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని చెదురు పల్లి గ్రామానికి చెందిన రఘువర్మ షార్ట్ ఫిలిం డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. రఘువర్మ డైరెక్టర్‌గా పని చేసిన మధుర కలహం షార్ట్ ఫిలింకి బెస్ట్ డైరెక్టర్ అవార్డు వచ్చింది. ఈ అవార్డును సినిమా హీరోలు యశ్వంత్, సుమంత్, కరణం క్రియేషన్స్ నిర్వాహకులు రాఘ వేంద్ర చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. అవార్డు అందుకున్న రఘువర్మను తండ్రి అంజయ్యతో పాటు గ్రామస్తులు, మండల వాసులు అభినందించారు.

చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి అండగా..

వెల్దండ : మండల కేంద్రానికి చెందిన సలేశ్వరం ఇటీవల మృతి చెందారు. మృతి చెందిన సలేశ్వరం కుటుంబానికి ఎస్ఎస్‌సీ1998 పదో తరగతి తోటి విద్యార్థులు విరాళాలు సేకరించి పిల్లల పేరిట డిపాజిట్ చేసిన రూ.85వేల బ్యాంక్ డిపాజిట్ బాండును సలేశ్వరం భార్య రేణుకకు వెల్దండ ఏఎస్ఐ జకీరుల చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు సురేష్ కుమార్, అంజన్ కుమార్, తిరుపతి, తిరుపతయ్య సుశీల్, రవీందర్ రెడ్డి, కొండల్, తారక రామారావు, జక్కుల శ్రీను, శ్రీను నాయక్, కృష్ణ, యాదగిరి, పురుషోత్తం రెడ్డి, మల్లికార్జున్, ఈదమన్న, కిరణ్ కుమార్, అన్వర్ బేగం పాల్గొన్నారు.

పైప్‌లైన్ల లీకేజీ పనులు పరిశీలన

నవతెలంగాణ-కొల్లాపూర్

సింగోటం నుంచి కొల్లాపూర్ పట్టణానికి వచ్చే మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పైప్‌లైన్ లీకేజి పనులను ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు, కౌన్సిలర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు రోజులుగా కొల్లాపూర్‌కు మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే పైప్‌లైన్ సింగోటం రోడ్డులో పెట్రోల్ బంక్ దగ్గర కొల్లాపూర్‌కు నీళ్లు సరఫరా అయ్యే మార్గంలో ఏడు చోట్ల లీకేజి అయ్యిందని, రెండు రోజుల నుంచి పైప్‌లైన్ లీకేజి పనులను కొల్లాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది శక్తి వంచన లేకుండా మరమ్మత్తులు చేశారన్నారు. పనులు పూర్తి కావడం వలన యధావిధిగా కొల్లాపూర్ మున్సిపాలిటీకి నీటి సరఫరా అవుతుందని తెలిపారు. ఆమె వెంట కౌన్సిలర్‌లు కొల్లాపూర్ కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి కాంగ్రెస్

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ భూములు కోల్పోయిన 90 మంది రైతులు భూములు కోల్పోతే రెండు విడతగా 20 మంది రైతులకు రూ.95,16,667 నష్టపరిహారం ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం కృష్ణమ్మ వరదలతో రేకులపల్లి గ్రామంలో సమీపంలోని జెన్కో దగ్గర 67 ఎకరాల వరకు రైతులు తమ భూములను కోల్పోవడం జరిగిందని, దాదాపుగా 90 మంది రైతులు తమ భూములను త్యాగం చేసి జన్కో లో విద్యుత్ ఉత్పత్తికి సహకరించినందుకే నేడు ప్రజలకు నాణ్య మైన విద్యుత్ సరఫరా కావడం జరుగుతుందన్నారు. రైతులు భూమిని ఎంతో పెద్ద మనసుతో ఆనాడు భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని,జెన్కో అధికారులతో పలుమార్లు కలిసి మాట్లాడి భూమిని కోల్పోయిన రైతులను ఆదుకోవాలని వారికి ఏదో రూపంలో ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించాలని కోరగా.. ఈ మేరకు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతుకు ప్రతి ఎకరానికి ఏడు లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఏడు లక్షలు కూడా తక్కువని ప్రస్తుత భూమి విలువ ధర 30, 40 లక్షలు విక్రమం అవుతుందని అన్నారు. రైతుల త్యాగం ఎప్పటికీ మరువలేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాంతాలు లేనివారే..రాద్ధాంతం చేస్తున్నారు

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్



నవతెలంగాణ - మల్దకల్

సిద్ధాంతాలు లేనివారే - రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం గద్వాల కాంగ్రెస్ పార్టీ క్యాం పు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరామని చెప్పుకునే వారికి ఒక సిద్ధాంతం లేదని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి రాద్ధాంతం చేయడమే వారి పనిగా వ్యవహరిస్తారని అన్నారు. అయ్యా సిద్ధాంతం లేని నాయకుల్లారా మీరు పార్టీలో చేరింది అభివృద్ధి కోసం కాదని, వ్యాపారాల కోసం సంతలో వ్యాపారం చేసే వారిలాగా ఎక్కడ సంతా జరిగితే అక్కడ వ్యాపారం చేసే వారికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే మీకు ఎలాంటి తేడా లేదన్నారు. సంతలో వ్యాపారలైన నయం నిజాయితీ వ్యాపారం చేస్తారని, ఇప్పుడు కాంగ్రెస్ సంత జరుగుతుందని కాంగ్రెస్‌లో చేరారు .. రేపు బీఆర్ఎస్ సంత జరుగుతే అక్కడ మీరే ఉంటారని అందుకే మీకు సిద్ధాంతాలు లేవని అన్నారు. ఎమ్మెల్యే చేరకముందు సరితమ్మ వర్గంలో చేరి ఎమ్మెల్యేను విమర్శించింది మరిచావా.. కనీసం నీ పక్కన కూర్చున్న వ్యక్తి కండువా అయిన వేసుకున్నాడా ఇదేనా పార్టీపై ప్రేమ ఒకప్పుడు రెండు బంగ్లాలను విమర్శించి ఇప్పుడు అదే వర్గం పంచాన చేరడం విడ్డూరం కాదా అన్నారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి సద్దనోంపల్లి గోపాల్,కురువ శ్రీనివాసులు, అశోక్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్లను బాగుచేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువ విజయ్ కుమార్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల నియోజకవర్గంలోని రోడ్లన్నీ గుంతలమయమయ్యాయని, వెంటనే రోడ్లను వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువ విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్, నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గద్వాల- అయిజ రహదారిపై ప్లకార్డులు పట్టుకొని పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డా.కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పార్టీ మారిన ఎమ్మెల్యే అయిజ రోడ్డుతో పాటు గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాలకు వెళ్లే రోడ్లను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. నీ సొంత అవసరాలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవడాన్నీ పక్కన పెట్టి గద్వాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. గుంతలమయమైన ఈ రోడ్లపై ఎన్నో ప్రమాదాలు జరిగి అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నా ఎందుకు ఎమ్మెల్యే స్పందించడంలేదని నిలదీశారు. పార్టీ మారి 6 నెలలు పూర్తి అయినా ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి జీవో తోపాటు ఒక్కరూపాయి నిధులు కూడా ఎందుకు తేలేదని అన్నారు. ఎమ్మెల్యే మీకు బ్లాక్ మెయిల్ రాజకీయాలు కొత్తేమి కాదని, కదా గద్వాల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెస్తా అని ముఖ్యమంత్రితో కొట్లాడాలన్నారు. లేనిచో గద్వాల ప్రజలతో కలిసి పెద్దఎత్తున ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయినా ఇప్పటివరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఒక్క ప్రాజెక్టు ఇవ్వకపోగా ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాపై ప్రేమ ఉంటే తక్షణమే జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టవర్ మక్బుల్, బీచుపల్లి, ఎల్కూర్ రవి, రాము, నర్సింహా, రవి, తిమ్మప్ప, పూజారి మల్దకల్, పూజారి గోవిందు, తిరుమలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్ వేడుకల్లో..
ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఎల్కూర్ గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరైన నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్ , నాయకులు అజయ్, చక్రం రెడ్డి, రామాంజనేయులు , నాగేంద్ర యాదవ్, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల పట్టణంలోని వివిధ వార్డులలో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల పట్ట ణా నికి చెందిన 33 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, పూడూరు కృష్ణ, రిజ్వాన్, బంగి సుదర్శన్ ,కో. ఆప్షన్ నెంబర్ అబ్దుల్ మో బిన్, నాయకులు గోవిందు సతీష్, ధర్మ నాయుడు, గంట రమేష్, కురుమన్న, వెంకట్రాం రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామాం జనే యులు లక్ష్మన్న దౌలన్న, మోబిన్,అన్వర్, నాగేంద్ర యాదవ్, పవన్ యాదవ్,వీరేష్, గాంధీ శ్రీనివాస్ యాదవ్, గువ్వల గోపాల్,కిరణ్ , ఫయాజ్, నరేందర్ రెడ్డి, ఫయాజ్,బాలాజీ,ఎంకే ప్రవీణ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నిషేధమా.. నీవెక్కడ..?

- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వాడకం
- పట్టణంలో కనిపించని నిషేధం
- వేడి పదార్థాలు టేస్టే..ప్రమాదమెంతో
- నియంత్రణ చర్యల శూన్యం
- ప్రజలను చైతన్యం చేయడంలో అధికారులు విఫలం

నవతెలంగాణ - జోగులాంబ ప్రతినిధి

వాతావరణ కాలుష్యం, పర్యావరణ కాలుష్యం, నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఇలా రకరకాల కాలుష్యాలు మానవ మనుగడకు ప్రమాదకరంగా మారుతున్నాయి. జీవన విధ్వంసానికి కారణ మవుతున్నాయి. కాలుష్యం ఎందుకు కలుగుతుందో తెలుసు, దాని వల్ల ఎలాంటి ప్రమాదమో తెలుసు అయినా పర్యావరణ పరిరక్షణలో, కాలుష్య నివారణలో ఇంకా వెనుకడుగే కనిపిస్తుంది. ప్లాస్టిక్ వాడకం పర్యా వరణానికి మనిషి ఆరోగ్యానికి అత్యంత ప్రమాద కరమని, అది క్యాన్సర్ కారకమని తెలిసినా దానిపై నిషేధం ఉన్నా ఏదో రకంగా, ఏదో ఒక రూపంలో దాని వాడకం కొనసాగుతూనే ఉంది. భవిష్యత్తులో పర్యావరణానికి మరింత ముప్పువాటిల్లి, ప్రాణాంతక పరిస్థితి దాపురించించే అవకాశం ఉందిని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి పెను ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయం ఇప్పుడే కాదు 1930 సంవత్సరంలోనే బయటపడింది. ఒక ప్లాస్టిక్ వస్తువు మట్టిలో పూర్తిగా కలిసి పోవడానికి కొన్ని వేల సంవత్సరాలు పడుతుంది. రోజు రోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిం చేందుకు 1999లో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నిషేధిత ఉత్తర్వులు జారీ చేసింది. అయినా వాటి అమలు విషయంలో మాత్రం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు, ప్రజలు పూర్తిస్థాయిలో దృష్టిసారించడంలేదు. పైగా మరింత ప్లాస్టిక్ వాడకం పెరుగుతుంది. ఒక విధంగా చెప్పాలంటే 20వ శతాబ్దం ఒక ప్లాస్టిక్ యుగంగా మారింది. పరిస్థితి ఇలానే కొనగాగితే భవిష్యత్తు ఎలా ఉంటుందో ఒక ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.

ప్లాస్టిక్ వాడకం పెరుగుతున్న తీరు..

ప్రమాదకరమైన ప్లాస్టిక్ వాడకం ఇప్పటికే కొనసాగుతూనే ఉంది. ప్రతి మనిషి సగటున నాలుగు కేజీల పాలిథిన్ వాడుతున్నారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 40 టన్నుల క్యారీ బ్యాగులు, వాటర్‌బాటిళ్లు, టీ కప్పు లు వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల ఉత్పత్తి 2 వందల టన్నులకు మించిపోయింది. ఒక్క జోగులాంబ గద్వాల జిల్లాలోనే మూడు టన్నుల ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్నారు. మున్సిపాలిటి వారు సేకరించే చెత్తలో 10శాతానికి మించి ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయి. ఇక పర్నీచర్, పనిముట్లు, వంట సామాగ్రి, చెప్పులు, సీసాలు, ఫోటో ఫ్రేములు, డ్రైనేజీ పైపులు, చాపలు, సిరంజీలు, సెలైన్ బాటిళ్లు, ట్యూ బులు, ఇతర కరాలు వస్తువులు ప్లాస్టిక్‌తో తయారు చేసినవి వాడుకలో ఉన్నాయి. ఆటోమొబైల్ రంగంలోనూ కంప్యూటర్లు, మానిటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాల వాడకంలో ప్లాస్టిక్ ఉపయోగం పెరుగుతుంది. ఓవం హెడ్ వాటర్ ట్యాంకులు, బకెట్లు, ట్యాబులు, ఇలా రకరకాల రూపంలో ప్లాస్టిక్ వాడకం పెరిగింది.

ప్లాస్టిక్ వ్యర్థాలతో నష్టం..

ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ప్లాస్టిక్ హాని కలిగిస్తుంది. వర్షపు నీరు భూగర్భంలోకి చేరకుండా ప్లాస్టిక్ అడ్డుపడుతుంది. ప్లాస్టిక్ తగలబెట్టడం వల్ల డ్రైయాక్సిన్ వాయువు గాలిలో కలిసి క్యాన్సర్ కారకమవుతోంది. పుశగ్రాసం లేనప్పుడు పశువులు, వివిధ జీవాలు ప్లాస్టిక్ వ్య ర్థాలు తింటాయి. వాటి మాంసం తినడం వల్ల రకరకాల రోగాలు వచ్చే అవకాశం ఎక్కువ. చెరువుల్లో, నదుల్లో ఈ వ్యర్థాలు చేరడంవల్ల చేపలు, జలచరాలు చనిపోతాయి.

వేడి పదార్థాలు టేస్టే కానీ..

గరం.. గరం..చాయ్...వేడివేడి ఇడ్లీ, దోశ, పూరి అంటూ ప్లాస్టిక్ కవర్లో వేసిస్తే చప్పరిస్తూ తాగు తాం.. తింటాం. కానీ దానివల్ల ఎంత ప్రమాదమో ఆలోసిస్తామా? ప్లాస్టిక్ కప్పుల్లో వేడి టీ పోయడం వల్ల, కవర్లలో వేడి పదార్థాలు పెట్టుకొని తినడం వల్ల ప్లాస్లిక్ వ్యర్థా లు కూడా మన కడుపులోకి వెళ్తాయి. అవి ఆరోగ్యానికి హాని కరం. ప్రమాదకర జబ్బులకు దారితీస్తాయి. ఇంత తెలి శాక ఊరుకుండటం దేనికి? ప్లాస్టిక్ వాడకాన్ని వదిలే యలేమా?

ఆలయాల్లో ప్లాస్టిక్‌నిషేధించలేమా..

మనం ఆలయానికి వెళ్లి ఆయురారోగ్యాలు ప్రసాదించమని దేవుని వేడుకుంటాం. అక్కడ కూడా ఆరోగ్యానికి మంచిది కాని ప్లాస్టిక్‌ని వాడుతున్నాం. కొన్ని రకాల ప్లాస్టిక్ వాడకం హానికరం కదా. భగవంతునికి సమర్పించే





పువ్వులు, టెంకాయ, ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకెళ్తాంటాం దేనికి? అంతే కాదు ఆలయంలో ఇచ్చే ప్రసాదాలు ప్లాస్టిక్ కవర్లల్లో ఇస్తున్నారు. అక్కడ చేసే అన్నదాన కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ విస్తరాకులు వాడుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఆలయ పరిసరాల్లో పడేస్తున్నారు. వీటి వల్ల పర్యావరణం కాలుష్యమే కాదు, వ్యక్తులూ అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. పోనీ భక్తులు, ఇతర వ్యక్తులు తెలిసో, తెలియకో కొన్నిసార్లు ఇలా చేస్తున్నారనుకుందాం. మరి అలయ అధికారులు, ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? కనీ సం ఆలయాల్లో, ఆలయ పరిసరాల్లోనైనా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిం చలేమా? ప్లాస్టిక్ ఫ్రీజోన్(ప్లాస్టిక్ రహిత ప్రాంతాలు) లుగా మార్చలేమా? ఈవిషయాన్ని ఇటు భక్తులు, అటు అలయాధికారులు, ప్రభుత్వం ఆలోచించాలి. ఆలయాల్లోనైనా ప్లాస్టిక్ నిషేధంపై కఠినంగా వ్యవహరించాలి.

ప్లాస్టిక్ నివారణ మార్గమేది...

ప్లాస్టిక్ సంచులను బయోడిగ్రేడబుల్గా 20 మైక్రాన్ల కంటే మందం తక్కువ కాకుండా, 12 అంగుళాల పొడవు, 8 అంగుళాల వెడల్పుతో మాత్రమే తయారుచేస్తే కొంత వరకు మేలు. వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుంటేనే మంచింది. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకపోవడం అనేది ఒక బాధ్యతగా గుర్తించాలి. కవర్లు, కప్పులు, వాటం బాటిళ్లు బహిరంగ ప్రదేశాల్లో పడేయకూడదు. పాలిథిన్ కవర్లవల్ల కలిగే అనర్థాలను గుర్తించి ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానిపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్లాస్టిక్ తయారీదారులపై కాలుష్య నియ ంత్రణ మండలి కఠినంగా వ్యవహరించాలి. ఈ విధమైన చర్యలతో కొంతలో కొంతైనా ప్లాస్టిక్ వ్యర్థాల వాడకం తగ్గుతుంది. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి కాదు మనిషి విధ్వం సానికి దారితీస్తుందన్న విషయం గుర్తుంచుకొని మసలు కోవాలి.

మున్సిపల్ అధికారులు విఫలం..

ప్లాస్టిక్‌ను నిషేధించడంలో గద్వాల మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పొచ్చు. ఎందుకంటే రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి ప్లాస్టిక్ వాడకాన్ని గద్వాల మున్సిపాలిటీలో వాడుతున్నారు. విక్రయించే వ్యాపారులే బాహటంగా తమకు మున్సిపల్ అధికారుల అండదండలున్నాయని చెబుతుండటం గమనార్హం. వార్త పత్రికల్లో ప్రచురించినప్పుడు, పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొంత అడావిడి చేయడం ఆతర్వాత శరామామూలే. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానిక ఇదే సరైన సమయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. సాధ్యమవుతుందో లేదో వేడిచూడాల్సిందే.

మౌలిక వసతులు కల్పించే వరకు పోరాడుతాం

- గురుకుల బాట ఇన్‌చార్జి కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గురుకులాలలో, కేజీబీవీ లలో, వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించే వరకు పోరాడుతామని గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జి కురువ పల్లయ్య అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆర్ ఎస్‌పీ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు.. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం విద్యార్థుల నుంచి సేకరించిన సమస్యలపై గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లాలోని సమస్యలపై రిపోర్టు ప్రస్తావించి గురుకుల బాట కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథ కాలలో మౌలిక వసతులు కల్పించకుండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ చిన్నచూపు చూస్తుందని అన్నారు. జిల్లాలోని గురుకులాల్లో పరిస్థితి దారుణంగా ఉన్నదని, సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్‌లు అపరిశుభ్రంగా ఉన్నాయని, కూరగాయలు పాడై పోయిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. నీటి వసతి లేదని, ఆర్‌ఓ ప్లాంట్లు పనిచేయకుండా రిపేంలో ఉన్నాయని పేర్కొన్నారు. బాత్రూములు అధ్వానమైన పరిస్థితిలో ఉండి స్నానాలు చేయడానికి, బట్టలుతుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పడుకునే గదులలో కిటికీలు, జాలీలు , ఫ్యాన్లు లేవని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బెడ్స్ ,చలి కోట్లు ఇవ్వలేదన్నారు. 50 మంది కలిపి రెండే బాత్రూంలున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని వసతి గృహాలలో బాత్రూంలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిల్టర్ వాటర్ లేదన్నారు. కేజీబీవీలో విద్యార్థులు చాలా సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నాయన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లేదని, అన్నం మెత్తగా ఉంటుందని, వంట రూమ్లు సరిగా లేవన్నారు. పాత సామాన్లలో వంటలు వండటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యో పరిస్థితి ఉందన్నారు. నాడు ఉద్యమంలో విద్యార్థులను చంపారు.. నేడు కల్తీ ఆహారంతో విద్యార్థులను చంపుతున్నారన్నారు. ఇప్పటివరకు చనిపోయిన 48 మంది విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించే వరకు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, డాక్టర్ కురువ విజయ్ కుమార్ , బీఆర్ఎస్‌వీ జిల్లా నాయ కులు , నియోజకవర్గం అధ్యక్షుడు మాజ్, మాధవ్, మత్తాలి, వీరేష్, మైనారిటీ నాయకులు అతికూరు రహమాన్, టవర్ మక్బూల్, బషీర్, జహంగీర్, అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో తీరిన దాహార్తి

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో దాదాపు 265 మంది బాలికలు చదువుతున్నారు. నిత్యం నీటి సమస్యతో సతమతమయ్యేవారు. గతంలో ఆ పాఠశాలకు సంబంధించిన పవర్ బోరు రోడ్డు విస్తరణలో భాగంగా పనికి రాకుండా పోయింది. దీంతో నిత్యం మిషన్ భగీరథ నీటితోనే అన్ని అవసరాలు తీర్చుకోలేక విద్యార్థినిలు అవస్థలు పడుతున్నారు. విద్యార్థినుల ఇబ్బందిని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి స్పందించి తన నిధులతో కొత్తగా బోరు వేయించారు. విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆ బోరుకు మోటారు బిగించి ప్రారంభించారు.



త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



నవతెలంగాణ-ఊట్కూర్

మార్గశిర మాసంను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మఖ్తల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను మండలం పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రభూత సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక మక్తల్ కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, కృష్ణయ్య, విష్ణువర్ధన్, తిరుపతయ్య, రాధిక, దీపిక, రజిత మాట్లాడుతూ మార్గశిర మాసంలో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలని, దైవ భక్తితో గ్రంథ పఠనంతో జ్ఞానంలో ఉండాలని ప్రబోధించారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక-మఖ్తల్ కమిటీ అధ్యక్షుడు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ - మాగనూర్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 10న (మంగళవారం) నిర్వహిం చనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజ యవ ంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజ నేయులు పిలుపునిచ్చారు. ఆదివారం మాగానూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఆశా కార్య కర్తల కు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నా లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు ఈ అసెంబ్లీ సమావేశంలోనే నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 10న చలో హైదరాబాదును విజయవంతం చేయాలని కోరారు. పారీ తోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని వేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధర లు కనుగుణంగా ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు వెంటనే అమలు చేయాలని, పీఎఫ్ , ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు : ఎస్పీ

నవతెలంగాణ- నారాయణపేట



సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అధిక లాభాల కోసం ఆశపడి ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టకండి. ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి, మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అధిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసపూరితమైనదని ఎస్పీ సూచించారు. ఎవరైన కొత్త వ్యక్తులు మీకు క్యూ ఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి. అది సైబర్ మోసమని గ్రహించండని, ఆన్‌లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసినప్పుడు మీ ఫోన్‌లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు, మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు. తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు. తస్మాత్ జాగ్రత్త అని ఆన్‌లైన్ లోన్ యాప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ యాప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి, 1930కి లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్‌సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలి. సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930కి ఫోన్ చేయాలని అన్నారు. NCRP portal (www.cybercrime.gov.in)లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారని ఎస్పీ తెలిపారు.

హెచ్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి
నెట్‌బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు



నవతెలంగాణ - ధన్వాడ

ఈ నెల 9 నుంచి 11వరకు కరీంనగర్ జిల్లాలో నిజామాబాద్ జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య నెట్ బాల్ 14 సంవత్సరాలలోపు బాల బాలికల పోటీలలో ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా బాలుర జట్టు తర పున పాల్గొ నుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న అశోక్ రాథోడ్, అరవింద్ నాయక్, చరణ్, రాకేష్, బాలరాజు, త్రిశాంత్, శివ, బాలకృష్ణలు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. వీరి ఎంపికల పట్ల ధన్వాడ మండల కేజీఎఫ్ సెక్రెటరీ నరసింహారెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్, పీడీ డాక్టర్ రామ్మోహన్, పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

24 గంటల పాటు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ- ఊట్కూర్

24గంటల పాటు మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 6గంటల నుంచి 10న సాయంత్రం 6గంటల వరకు మొత్తం 24గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మరికల్ నుంచి నారాయణపేట వెళ్లే దారిలో కొత్త తండా దగ్గర మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసం కావడంతో పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీంతో మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి నీటి సరపరా అయ్యే ఊట్కూర్ మండలంలో పూర్తిగా నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.